## Cambridge English Language Programme Inaugurated on 19-09-2026

The Department of Training and Placements successfully inaugurated the **Cambridge English Language Programme** in collaboration with **Cambridge University Press & Assessment**, marking a significant milestone in the institution's commitment to enhancing students' **English language proficiency, communication skills, and global employability**. The programme is envisioned to empower students to **communicate confidently, connect globally, and compete successfully in an increasingly international professional environment**.












# మలినేనిలో కేంబ్రిడ్జ్ ఆంగ్ల భాషా నైపుణ్యాల పై అవగాహన




ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), సెప్టెంబర్ 19, ప్రభాతవార్త : మండలంలోని పుల్లడిగుంట గ్రామ పరిధిలో ఉన్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాల, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ఆధ్వర్యంలో కేంబ్రిడ్జి ఇంగ్లీష్ లాంగ్వేజ్ నైపుణ్యాలపై కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ మరియు అసెస్మెంట్ సహకారంతో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రెస్ మరియు అసెస్మెంట్ మల్టీ లెవెల్ టెస్టింగ్ విభాగం ప్రోడక్ట్ మేనేజర్ లాన్ కావ్లే ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..ప్రస్తుత గ్లోబల్ వాతావరణంలో ఆంగ్ల భాషపై పట్టు, సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు విద్యార్థుల విద్యా మరియు వృత్తి జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. విద్యార్థుల్లో అంతర్జాతీయ స్థాయి ఆంగ్ల భాషా నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు కెరీర్‌కు అవసరమైన ప్రొఫెషనల్ సామర్థ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మలినేని విద్యాసంస్థల చైర్మన్ డా.మలినేని పెరుమాళ్ల మాట్లాడుతూ..విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా లభించే ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవ డానికి ఆంగ్లభాషా ప్రావీణ్యం, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రెస్ మరియు అసెస్మెంట్‌తో కలిసి ప్రారంభించిన ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్ ప్రగతికి ఉపయోగకరంగా ఉంటుందని ఉద్ఘాటించారు. విద్యార్థులను కమ్యూనికేట్, కనెక్ట్ అండ్ కంపెట్ గ్లోబల్లీ అనే లక్ష్యంతో తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ సంస్థల సహకారంతో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆంగ్ల భాషా ప్రావీణ్యం, కమ్యూనికేషన్, కాన్ఫిడెన్స్ మరియు కెరీర్ రెడీనెస్ ను మెరుగుపరుచుకునే విలువైన అవకాశం లభించిందన్నారు. కళాశాల డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు, అంతర్జాతీయ కెరీర్ అవకాశాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమని వివరించారు. కేంబ్రిడ్జి ఇంగ్లీష్ లాంగ్వేజ్ ప్రోగ్రాము ద్వారా విద్యార్థులు తమ భాషా నైపుణ్యాలను మెరుగుపరుచు కుని గ్లోబల్ అవకాశాలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.జెట్టి అప్పారావు, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డా.కె.శ్వేత, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, డీన్లు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, మరియు మూడవ సంవత్సరం బి.టెక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# భాషా నైపుణ్యాలు అవసరం



ఇయాన్ కౌలీకి ఒప్పందపత్రం అందిస్తున్న మలినేని పెరుమాళ్లు

**పుల్లడిగుంట (వట్టి చెరుకూరు), న్యూస్ టుడే:** పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం ఆంగ్ల భాష బోధన కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. కళాశాల శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పనశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో కేంబ్రిడ్జి విశ్వవి ద్యాలయం ప్రొడక్ట్ మేనేజర్ ఇయాన్ కౌలీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసం గించారు. అంతర్జా తీయ స్థాయి ఆంగ్ల భాషా నైపుణ్యాలు, కమ్యూనికేషన్స్ స్కిల్స్, వృత్తిపరమైన అనుభ వాలతో నడుచుకోవా లని సూచించారు. విద్యార్థినులకు సాంకే తికతతోపాటు భాషా నైపుణ్యాలు కూడా ఉండా లని కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్లు సూచిం చారు. కళాశాల సంచాలకులు కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ జెట్టి అప్పారావు, ఆచార్యులు శ్వేత తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి / స్థానికం

## క్లుప్తంగా

# అంతర్జాతీయ స్థాయి ఆంగ్ల భాషా నైపుణ్యాలు అవసరం

### కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధి ఇయాన్ కాలీ




ప్రత్తిపాడు: విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ఆంగ్లభాషా నైపుణ్యాలు అవసరమని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్మెంట్ మల్టీ లెవల్ టెస్టింగ్ విభాగం ప్రోడక్ట్ మేనేజర్ ఇయాన్ కాలీ అన్నారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్మెంట్ సహకారంతో వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ ఆధ్వర్యంలో కేంబ్రిడ్జి ఇంగ్లిష్ లాంగ్వేజ్ ప్రోగ్రాం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇయాన్ కాలీ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత గ్లోబల్ వాతావరణంలో యువతకు ఆంగ్ల భాషపై పట్టు, సమర్థవంతమైన కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటే అటు విద్యార్థి దశలో, అనంతరం వృత్తి పరమైన జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లభించే ఉన్నత విద్యా, ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలంటే ఆంగ్ల భాషా ప్రావీణ్యం, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమన్నారు. కళాశాల డైరెక్టర్ కె. వెంకటేశ్వరరావు, ప్లేస్మెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.శ్వేత, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఓటర్ల జాబితా ప్రదర్శన

ప్రతిపాడు: బడిలో ఎనికల నిరంహణకు